బాధ్యతల స్వీకరణ

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న సత్యనారాయణ

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 15 : సిర్పూర్(టీ) మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సత్యనారాయణ గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు సిర్పూర్(టీ) ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన రాజేశ్వర్ మంచిర్యాల జిల్లా మందమర్రికి బదిలీ అయ్యారు. అదే విధంగా జైపూర్ మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించిన సత్యనారాయణ సిర్పూర్(టీ)కీ బదిలీపై వచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సిర్పూర్(టీ) మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ మేరకు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణకు మండల ప్రజాప్రతినిధులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు

ఆసిఫాబాద్,ఫిబ్రవరి 15: పంటల రక్షణకు, అడవి జంతువులను వేటాడడానికి విద్యుత్ తీగలను అమరిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ సతీశ్ హెచ్చరించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అడవి జంతువులకు కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలతో అమాయకమైన ప్రజల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఎక్కడ కూడా విద్యుత్ తీగలు అమర్చినట్లు తెలిస్తే వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. నిందితులకు పది సంవత్సరాల శిక్ష, యావజ్జీవ శిక్ష పడే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు అమర్చినట్లు తెలిస్తే తనకు సమాచారం అందిం చాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు

రెబ్బెన, ఫిబ్రవరి 15: గ్రామాల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేయవద్దని రెబ్బెన ఎంపీడీవో, ప్రత్యేక అధికారిణి శంకరమ్మ సూచించారు. గురువారం గ్రామ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సర్కార్ మారింది... బ్రిడ్జి నిర్మాణం ఆగింది

- నిధులు మంజూరై 4నెలలైనా ప్రారంభం కానీ పనులు
- ఈ వానాకాలం కూడా దిందా వాసులకు కష్టాలే
- గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన
- త్వరగా పనులు మొదలు పెట్టాలని గ్రామస్తుల వేడుకోలు

దిందా-కేతిని వాగు

వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న దిందా-కేతిని వాగు (ఫైల్)

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 15 : బ్రిడ్జి నిర్మాణం ఆ గ్రామస్తుల చిరుకాల వాంఛ, ఊరికి చేరేందుకు అడ్డుగా ఉన్న వాగు దాటే క్రమంలో ఎంబీబీఎస్ యువకుడి నిండి ప్రాణం బలైంది. అటువంటి పరిస్థితి ఎవరికి రాకూడదని ఊరంతా ఏకమయ్యారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి సైతం గుడారాలు వేసి వాగు ఒడ్డున రిలే నిరాహార దీక్షలు చేశారు. సర్కారు స్పందించాలని తమ కష్టం తీర్చాలని ఏకంగా కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశారు. దీంతో గత కేసీఆర్ సర్కారు స్పందించి బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడమే కాక స్టేజ్-2 ఫారెస్ట్ క్లియరెన్స్ కూడా ఇప్పించింది. ఎన్నికలకు ముందే అప్పటి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనేరు కోనప్పలు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కానీ సర్కారు మారిన తర్వాత దిందా బ్రిడ్జి నిర్మాణం కథ మళ్లీ మొదటికి వచ్చింది. సాధ్యాసాధ్యాలు చూడకుండా గత కేసీఆర్ సర్కారు ప్రజల కోసం మంజూరు చేసిన బ్రిడ్జిలు, వంతెనలు ఉన్నపలంగా నిలిపివేయాలని సర్కారు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు మారుమూల గ్రామం ప్రజలకు తీరని అన్యాయం చేస్తోంది.

● శంకుస్థాపన చేసినా తట్టెడు మట్టి తీయలేదు...

దిందా గ్రామ ప్రజల కష్టాలు తీర్చేందుకు గత కేసీఆర్ సర్కారు మంజూరు చేసిన బ్రిడ్జి నిర్మాణానికి ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కార్ అడ్డుపుల్ల వేసింది. గత కేసీఆర్ సర్కార్ చేపట్టిన పనులు, మంజూరు చేసిన నిధులను ఎటువంటి కారణం లేకుండా పనులన్ని ఆపాలని హుకుం జారీ చేసింది. దీంతో పనులన్ని ఎక్కడికక్కడ ఆగాపోయాయి. టెండర్ల దశ దాటి పనులు మొదలయ్యే సమయానికి ఇలా అర్థం లేకుండా పనులు ఆపి క్యాన్సిల్ చేయాలనే సర్కారు ఆలోచన చేయడంతో బ్రిడ్జి నిర్మాణం జరిగి ఇబ్బందులు తీరుతాయని ఆశ పడిన గ్రామస్తులకు మళ్లీ కష్టాలే ఎదురుకానున్నాయి. సర్కారు తీసుకున్న అనాలోచిత నిర్ణయంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేం పద్ధతి అంటూ ప్రశ్నిస్తున్నారు.

● తమ ప్రాణాల కన్నా రాజకీయాలే ముఖ్యమా...

ప్రజలకు సౌకర్యాలు కల్పించడం, సమస్యలు తీర్చడం పాలకుల కర్తవ్యం. దిందా గ్రామ ప్రజలు సుమారు 2వేల మంది ఉండగా వాళ్లకు సంబంధించిన కనీస వసతులైన రహదారి, బ్రిడ్జి నిర్మాణం విషయంపై అటు కాంగ్రెస్ సర్కారు, ఇటు అధికారులు అనుసరిస్తున్న విధానం ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది. పాలకులు ఎవరైతే ఏమిటి ? ప్రజల కష్టాలు తీర్చరా అంటూ జనాలు బాహాటంగా ప్రశ్నించే పరిస్థితి రావడం సర్కార్ ఆలోచన చేయాల్సిన విషయమని విద్యావంతులు హితవు పలుకుతున్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించిన బ్రిడ్జి ఇప్పుడే మళ్లీ మొదటికి రావడం గ్రామస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు వానాకాలం పడే బాధలు ప్రజలు తెగించి వరద నీటిలో వాగుదాటాల్సిన పరిస్థితి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా దిందా వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం మరింత చొరవ చూపాల్సిన ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్య వైఖరిపై గ్రామస్తులు ఆగ్రం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటున్నారు.

మా గోస తీరుడు సర్కార్‌కు ఇష్టం లేదేమో..

గత కేసీఆర్ సర్కారు మా పోరాటాలు, కష్టాలు చూసి బ్రిడ్జి మంజూరు చేసింది. 3 కోట్ల నిధులు ఇచ్చింది. దీంతో చాలా ఆనంద పడ్డాం. అయితే ఎన్నికలు జరిగి సర్కారు మారడంతో మా బ్రిడ్జి కథ మళ్లీ మొదటికి వచ్చింది. మరో 3 నెలల్లో వర్షాకాలం రానుంది. మళ్లీ వాగు కష్టాలు తప్పవు. ఊర్లో ఉన్న యువకులు, గ్రామస్తులతో కలిసి చేసిన పోరాటం వృథాగా మిగలడం బాధ కలిగిస్తున్నది. జిల్లా మంత్రి, కలెక్టర్, అటవీ శాఖ అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చూడాలి.

- నికాడి వెంకటేశ్, దిందా యువకుడు

బ్రిడ్జి పనులను ప్రభుత్వమే ఆపింది

గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన బ్రిడ్జి నిర్మాణ పనులను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టకుండా ఉండడం దురదృష్టకరం. మా ఊరి నుంచి వానాకాలంలో ఎలాంటి కష్టాలు లేకుండా రాకపోకలు చేస్తామని ఆశ పడ్డాం. మా ఆశలు అడియశాలే అయ్యాయి. గత కేసీఆర్ ప్రభుత్వం చొరవతో అటవీశాఖ క్లియరెన్స్ రాగా రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసింది. కాగా అప్పటి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అధికారులతో కలిసి ప్రారంభించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి 2 నెలలు గడుస్తున్నా ఇప్పటికి తట్టెడు మట్టి తియ్యలేదు. కనీసం బ్రిడ్జి కడతామనో కట్టమనో చప్పే నాథేడే దిక్కు లేకుండా పోయింది.

- బోర్కుట్ సోమయ్య, దిందా గ్రామస్తుడు

'ప్రత్యేక' పారిశుధ్యం ఏదీ..?

- మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం

వాంకిడి, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంలో వారం పాటు అధికారులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం వాంకిడి గ్రామంలో వారంపాటు చేపట్టిన పనులు పారిశుధ్యం,తదితర సమస్యలపై జీపీ ఆవరణలో ప్రత్యేకాధికారి అధ్యక్షతన నిర్వహించాల్సిన గ్రామసభకు ప్రత్యేకాధికారి గైర్హాజరైయారు. దీంతో సమస్యలు ఎవరికి చెప్పాలో ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇలా ఉండగా వారం పాటు వాంకిడిలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా జీపీలోని ఇంద్రానగర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సమీపంలోని కాలనీలో చెత్తా చెదారంతో మురుగు కాలువల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నది. మురుగుకాలువలను శుభ్రం చేయించడంలో అధికారుల చిత్తశుద్ధి కరువైంది. మురుగు కాలువలు, చెత్తతో నిండిపోయి కంపు కొడుతున్నాయి. దోమలు,ఈగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడంతో పాటు రోగాల బారిన పడుతున్నారు. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకాధికారి గురువారం జరిగిన గ్రామసభకు గైర్హాజరు విషయమై వాంకిడి జీపీ కార్యదర్శి శివకుమార్‌ను వివరణ కోరగా కలెక్టర్ అనుమతి తీసుకొని హైదరాబాద్‌కు ఆఫీస్ పనిపై వెళ్లినట్లు తెలిపారు.

వాంకిడి: తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సమీపంలోని కాలనీలో చెత్తా చెదారంతో మురుగు కాలువ

డీఎస్పీగా బాధ్యతల స్వీకరణ

ఆసిఫాబాద్,ఫిబ్రవరి15: ఆసిఫాబాద్ డివిజన్ పోలీస్ అధికారిగా బదిలీపై వచ్చిన సదయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ సురేశ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. డీఎస్పీ తన కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. డీఎస్పీకి పలువురు సీఐలు, ఎస్సైలు శుభాకాంక్షలు తెలిపారు.

శిశు సంక్షేమానికి కృషి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి15 : మహిళా, శిశు సంక్షేమానికి కృషి చేస్తానని ఆశాఖ జిల్లా అధికారి ఆడేపు భాస్కర్ అన్నారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన సావిత్రి సిద్దిపేటకు బదిలీపై వెళ్లడంతో జగిత్యాలలో విధులు నిర్వహించిన ఆడేపు భాస్కర్‌ను జిల్లాకు బదిలీ చేశారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో కిషోర బాలికలకు, చిన్నారులకు,గర్భిణులకు, బాలింతలకు మంచి పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

వాంకిడి ఎంపీవోగా ఖాజా అజీజ్‌ఉద్దీన్

వాంకిడి,ఫిబ్రవరి 15: వాంకిడి ఎంపీవోగా ఖాజా అజీజ్‌ఉద్దీన్ గురువారం బాధ్యతలు చేపట్టగా, ఇంతకు ముందు ఆయన తిర్యాణి ఎంపీవోగా విధులు నిర్వహించారు. వాంకిడి ఎంపీవోగా విధులు నిర్వహించిన శివకుమార్ బదిలీపై సిర్పూర్(యు)కు వెళ్లారు.

ఎంపీడీవోను కలిసిన విద్యుత్ ఏఈ

కెరమెరి, ఫిబ్రవరి 15 : కొత్త ఎంపీడీవోగా వచ్చిన కృష్ణారావును విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయనను కలిసి మండల సమస్యలపై చర్చించారు. మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా తగిన సిబ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఆయన వెంట కార్యదర్శి భీమయ్య, కారోబార్ వెంకన్న తదితరులు ఉన్నారు.

కాగజ్‌నగర్‌కు తరలిన సీహెచ్‌సీ

- 35 ఏండ్లపాటు ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి15 : ఆసిఫాబాద్ ప్రాంతంలోని ప్రజలకు దాదాపుగా 35 ఏండ్లకు పైగా వైద్యసేవలు అందించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కాగజ్‌నగర్‌కు తరలించారు. జిల్లా కేంద్రంలో కొత్తగా ఏర్పాటైన వైద్య కళాశాలకు అనుబంధంగా ప్రసుతం ఉన్న ఆసుపత్రి భవనాన్ని కేటాయించడంతో ఇక్కడ సేవలు అందించిన సీహెచ్‌సీ కాగజ్‌నగర్‌కు తరలించినట్లు తెలిసింది. మెడికల్ కళాశాలకు అనుగుణంగా ఆసుపత్రి భవనాన్ని తీర్చిదిద్దుతున్నారు. సీహెచ్‌సీగా ఉన్నప్పుడు వంద పడకల ఆసుపత్రిగా కొనసాగింది. ఈ ఆసుపత్రిలో ప్రతి నెలా 30కిపైగా సాధారణ కాన్పులు చేసేవారు. అంతేకాకుండా వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోయినప్పటికీ ఉన్న సిబ్బందితోనే రోగులకు వారి శక్తి మేర వైద్యం అందించడంతో ప్రతిరోజూ 200 ఓపీలు నమోదు అయ్యేవి. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో 350 పడకలతో రోగులకు సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే మెడికల్ కళాశాలకు చెందిన ఇంజినీరింగ్ విభాగం ఆధీనంలో పనులు నడుస్తున్నాయి. పెద్ద ఆసుపత్రిగా ఏర్పాటు కావడంతో ఇక్కడ వైద్యం మరింత మెరుగుపడే అవకాశం ఉంది. గత కేసీఆర్ ప్రభుత్వం గిరిజన ప్రాంతం అయినా ఇక్కడ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంపై ఇప్పటికే ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి స్థాయి వైద్యసేవలు ప్రారంభించాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

రైతులకు భూసమస్యలు లేకుండా చూడాలి

తిర్యాణి, ఫిబ్రవరి15: రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా చూడాలని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మాండ్ల జగదీశ్, ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి కొత్త తహసీల్దార్‌ను కోరారు. మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సునీల్ కుమార్‌ను తన కార్యాలయ ఆవరణలో గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు బొమ్మగోని శంకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ్య, గాయెంగి మల్లేశ్, తోట లచ్చయ్య,బొల్లం బాపు, అట్టెం సుమన్ పాల్గొన్నారు.

పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

కెరమెరి, ఫిబ్రవరి 15 : వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పదో తరగతి విద్యార్థులను అన్నివిధాలుగా సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. గురువారం మండలంలోని మోడి కేజీబీవీను డీఈవో అశోక్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించిన అనంతరం సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని ప్రత్యేక అధికారి మీనాను ఆదేశించారు. విద్యార్థులకు తగిన పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యంగా ఉంటూ విద్యలో రాణిస్తారన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి ధర్మయ్య, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీలో వండిన భోజనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్

ఘనంగా సేవాలాల్ జయంతి

రెబ్బెన, ఫిబ్రవరి 15 : మండలంలోని గోలేటిలో గురువారం లంబాడ కులస్థుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించి సేవాలాల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి అంజనేయులుగౌడ్, బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు దాసరి సాంబగౌడ్, గ్రామపెద్దలు లావుడ్య దుప్పనాయక్, అజ్మీర బలరాంనాయక్, కున్సోత్ భిక్కునాయక్, అజ్మీర బాబురావు, గుగులోత్ రవినాయక్, బానోత్ పెంటునాయక్, బానోత్ దేవయ్య, జర్పుల తిరుపతి, అజ్మీర తిరుపతి, అజ్మీర వామన్ పలువురు ఉన్నారు.

● కెరమెరి మండలంలో..

కెరమెరి, ఫిబ్రవరి 15: శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎక్స్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన రామారావ్ మహారాజ్ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సామూహిక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక హోమం ఏర్పాటు చేసి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్‌లాల్ నాయక్, నాయకులు బానోత్ వెంకటి, రాథోడ్ ఉత్తం నాయక్, శేషరావ్, శివాజీ, సుదర్శన్ పాల్గొన్నారు.

● బెజ్జూర్ మండలంలో..

బెజ్జూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని లంబాడిగూడలో లంబాడి సోదరులు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంజారుల సంస్కృతి సంప్రదాయలతో భోగ్ భండార ప్రత్యేక పూజలు చేశారు. లంబాడీ సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

● లింగాపూర్ మండలంలో..

లింగాపూర్,అక్టోబర్ 15: మండలంలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు, ఆయా గ్రామాల్లోని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గోలేటిలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న లంబాడ కులస్థులు

కెరమెరి: సేవాలాల్ జయంతి సందర్భంగా హోమం నిర్వహిస్తున్న భక్తులు

లింగాపూర్ మండలకేంద్రంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బంజార కులస్థులు

జిల్లాలో జంటహత్యల కలకలం

తమ్ముడు, ఆయన భార్యను చంపిన అన్న కుటుంబం ● భూ వివాదాలే కారణం

వాంకిడి, ఫిబ్రవరి 15: భూ వివాదం ఓ ఇంట్లో మంట రాజేసింది. ఏకంగా సొంత తమ్ముడు, ఆయన భార్యను హతమార్చే వరకు వెళ్లింది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమాన గ్రామ శివారులో గురువారం సాయంత్రం జంట హత్యలు కలకలం రేపాయి. గ్రామానికి చెందిన డెంగ్రే దస్రు, అతడి భార్య బైనాబాయి కూతుళ్లు సవిత, భయాబాయిలతో కలిసి పొలంలో పనులకు వెళ్లారు. ఇంతలోనే దస్రు సొంత అన్న పత్రు, ఆయన కొడుకులు తిరుపతి, సాయి ఒక్కసారిగా గొడ్డళ్లతో దాడి చేశారు. ముందుగా బైనాబాయి మెడ, తలపై దాడి చేశారు. దస్రు పరుగెత్తడంతో, వెంటపడి ఆయన తల, మెడపై నరికి దారుణంగా హతమార్చారు. అనంతరం నిందితులు వాంకిడి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సురేశ్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. సీఐ శ్రీనివాస్. ఎస్ఐ సాగర్‌తో మాట్లాడారు. భూ వివాదాలే హత్యకు కారణమని స్థానికులు చెప్పినట్లు సమాచారం. మృతదేహాలను ఆసిఫాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కొడుకు శ్రీకాంత్, కూతుళ్లు సవిత, భయాబాయిల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు

వాంకిడి,ఫిబ్రవరి 15 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ ప్రయోగ పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 11న వొకేషనల్ బ్రిడ్జి కోర్స్ బోటనీ పరీక్షతో మొదలైన ఈ ప్రయోగ పరీక్షలు గురువారం వొకేషనల్ బయోలాజికల్ సైన్స్‌తోప్రశాంతంగా ముగిశాయని వాంకిడి ప్రభుత్వ జూనియార్ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ తెలిపారు.

అటవీ, వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

బెజ్జూర్, ఫిబ్రవరి 15 : అడవులతో పాటు అటవీ ప్రాంతంలో నివసించే వన్య ప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యతని ఎఫ్ఎస్‌వో మల్లికార్జున్ అన్నారు. గురువారం మండలంలోని అటవీ పరిసర గ్రామమైన చిన్న సిద్దాపూర్‌లో ఆయన ఎఫ్‌బీవో వెంకటేశ్‌తో కలిసి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్‌వో మాట్లాడుతూ.. అడవులను కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. బెజ్జూర్ టైగర్ కారిడార్‌గా ఉన్నందున పులుల సంచారం ఎక్కువగా ఉంటుందన్నారు. ఎవరైనా పులలకు విషప్రయోగాలు చేయడం, వన్య ప్రాణులకు ఉచ్చులు బిగించడం, కరెంట్ తీగలు అమర్చి హతమార్చడం లాంటివి చేస్తే అటవీ వన్య ప్రాణుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వన్య ప్రాణుల వల్ల రైతులకు నష్టం వాటిల్లినట్లయితే పరిహారం కోసం సంబంధిత బీటు అధికారి సూచనల మేరకు రేంజ్ అధికారికి దరఖాస్తు సమర్పిస్తే పరిహారం మంజూరు చేయడానికి అవకాశం ఉంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, పశు పోషకులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలను పెంపొందించాలి

కౌటాల, ఫిబ్రవరి 15: విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించాలని ప్యానెల్ టీం లీడర్ గావుడే హన్మంతు అన్నారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశాలతో మండల కేంద్రంలోని కేజీబీవీలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీలో విద్యార్థులకు అందించే ఆహారం, స్టోర్ రూంలోని సరుకులు, గుడ్లను పరిశీలించారు. అనంతరం విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట టీం సభ్యులు శ్యాంసుందర్, స్వప్న, రాకేశ్ గుప్త, రాజబాబు, సంతోష్, ప్రకాశ్, మార్త రమేశ్ ఉన్నారు.

రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 15: సిర్పూర్ టీ మండలంలోని హుడ్కిలి గ్రామ పంచాయతీకి ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శి కాకుండా రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని కోరుతూ గ్రామానికి చెందిన కిర్మరే తరుణ్, తాడే రాకేశ్ కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవ్‌రావ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో ప్రస్తుతం ఉన్న ఇన్‌చార్జి కార్యదర్శి నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఔట్ సోర్సింగ్ కార్యదర్శిని బదిలీ చేసి గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శి దీలిప్ సర్కార్‌ను నియమించాలని వారు కోరారు.

పారిశుధ్యంలో కార్మికులదే కీలక పాత్ర

కౌటాల, ఫిబ్రవరి 15 : పారిశుధ్య కార్యక్రమాల్లో కార్మికులదే కీలక పాత్ర అని ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా జీపీ పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్య పను లు ఏ అధికారులతో, ప్రజాప్రతినిధులతో కాదని కేవ